RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

సంపుటి : 11    సంచిక : 7    2016 నవంబర్ 16-30    పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. A .P, INDIA.
Call : 9346960601, 9866113513.
mail@christavanaadu.com, christavanaadu@gmail.com
info@christavanaadu.com & christavanaadu1@yahoo.co.in

సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం

WhatsApp : 8333012184
www.christavanaadu.com
www.christavanaadu.weebly.com
www.facebook.com / christavanaadu


'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖించుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.




అతని (పిలాతు) భార్య-నీవు ఆ 'నీతిమంతుని' జోలికిపోవద్దు..★

ప్రపంచ చరిత్రలో ఎందరో మహానుభావులను గురించి చదువుతాం. అందు శూరులు, ధీరులు, ధర్మాత్ములు, మత ప్రభోధకులు, పద్య, గద్య, నిష్ణాతులు, నిష్టాగరిష్టులు, త్యాగశీలురు, సేవాతత్పరతగలవారెందరో ఉన్నారు. ఇది జగమెరిగిన నిజం. వారందరిలో యేసుక్రీస్తుదో ప్రత్యేకతన్నది సత్యదూరంగాదు. ఆయనే చరిత్రకు మూల పురుషుడైనారు.

2లో



మనస్సులో జ్ఞానయజ్ఞం జరగనంతవరకు బయట ఎన్ని యజ్ఞాలు చేసినా ఏ లాభమూ లేదు.
-డా.గరికపాటి



డబ్బుంటే పరేషాన్, బంగారం ఉంటే పరేషాన్, అదే యేసుంటే ఏ పరేషాన్ లేదు.. దేవునికి స్తోత్రం.
-డా.జాయ్ చెరియన్, హైద్రాబాద్.



సమాజంలో గౌరవం లేనివారికి పోలీస్ డిపార్ట్‌మంట్ అంటే అసహ్యామే
-ఖుష్బూ
పేకాట పాపారావ్ చిత్రంలో

## సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పునఃప్రతిష్ఠోత్సవము & ఉజ్జీవ మహాసభలు

**విజయనగరం :** సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పునఃప్రతిష్ఠోత్సవము ఈ నెల 22వ తేదీన జరుగుతుంది. ప్రతిష్టించడానికి బాప్టిస్ట్ వరల్డ్ ఎలియన్స్ అధ్యక్షులు రెవ.పాల్ సీర్ఘూ విచ్చేస్తున్నారు. వీరు భారతదేశానికి రావడం ఇదే తొలిసారి. ఈ సందర్భంలోనే సౌత్ఇండియా బాప్టిస్ట్ కన్వెన్షన్ కూడా జరుగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి, జిల్లాలనుంచి ఎందరో బాప్టిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. 22 నుంచి 25 వరకు విజయనగరం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సువార్తసభలు ప్రతిరోజు సాయంత్రం జరుప నిశ్చయించారు. అందరూ ఆహ్వానితులేనని సంఘపెద్దలు తెలిపారు..



**Ministers and Leaders**

**SIMMS Platinum Baptist Church**
Baptist Association of Andhra Pradesh
Vizianagaram, India.

Dear Sisters and Brothers in Christ,

I greet you in the greatest and most wonderful name of our Lord and Saviour, Jesus Christ.

On behalf of the Baptist World Alliance, the general secretary and the staff, it is a great honour to convey our words of congratulations to the SIMMS Platinum Baptist Church leadership and the entire congregation for the completion of your new building.

We pray that this new building will enhance your ministry for the Lord Jesus Christ. We pray that the dedication of this place of worship will usher a great revival in the entire congregation.

In the same spirit, we celebrate the formation of the Baptist Association of Andhra Pradesh. We pray that the birth of this new association will assist in mobilizing Baptist churches to continue the work of evangelism and mission. We encourage the newly formed association to seek membership with the Asia Pacific Baptist Federation and the Baptist World Alliance.

Peace and grace from God our Father and our Lord Jesus Christ be with you all.

Your fellow servant in Christ
**Ngwedla Paul Msiza**
President, Baptist World Alliance




11వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
**అభినందనలు**
కట్టా జాకబ్‌రాజు, హైద్రాబాద్ ప్రముఖ నాయకులు



## కృపావరం సువర్ణరాణి వివాహ మహోత్సవం

విశాఖ జిల్లా యలమంచిలి బాప్టిస్టు సంఘ ముఖ్య సలహాదారు మరియు బాప్టిస్టు సంఘ నాయకులు టిడిఎస్ కుమారుని పెండ్లి వేడుక స్థానిక బాప్టిస్ట్ సంఘంలో ఘనంగా జరిగింది. ప్రముఖులతోబాటు



వధూవరులను దీవిస్తున్న కోట సుబ్బారెడ్డి కుటుంబం


బాప్టిస్టులెందరో హాజరై వధూవరులైన కృపావరం, సువర్ణరాణి లకు శుభాశీస్సులందించారు. పెద్దలైన కోట సుబ్బారెడ్డి దంపతులు తమ కుటుంబంతో సహా వచ్చి వధూవరుల్ని ఆశీర్వదించారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ సంఘాధ్యక్షులు హెరాల్డ్ విలియమ్స్ విచ్చేసి సంఘం తరపు శుభాకాంక్షలందించారు. మరో ప్రముఖ బాప్టిస్ట్ నాయకులైన రెవ.వి.విజయకుమార్ (బొబ్బిలి) తరపున వారి కుమారుడు డా.అనిల్ దేవ్‌దత్ శర్మ హాజరై తమ శుభములను అందించారు. అలాగే టిడిఎస్ కుటుంబాలకు సంబంధించినవారు, స్నేహితులు వధూవరులకు శుభాకాంక్షలందించారు. స్థానిక ఎం ఎల్ ఎ పి.చలపతిరావు హాజరై వధూవరులను దీవించారు.



2

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-30 నవంబర్ 2016




(మొదటిపేజీ తరువాయి) ఆయన పేరట చరిత్ర క్రీస్తుపూర్వంగాను, క్రీస్తుశకంగాను విభజింపబడింది. దాన్ని బట్టే ప్రపంచం నడుస్తోందన్నది కాదనలేని నిజం. అయితే బైబిలునందు ఆయనను 'నీతిమంతుని'గా చూడగలం. ఇలా ఓ వ్యక్తిని గురించి నీతిమంతుడని ఆ వ్యక్తి చరిత్రను తెలుపుతూ వ్రాయబడిన మరో పుస్తకం లోకంలో ఎక్కడా లేదంటారు క్రైస్తవపండితులు. యేసుక్రీస్తు 'నీతిమంతుడు'. ఇది బైబిల్ సాక్ష్యం. అందుకు సంబంధించిన కొంత వివరణే మీరిప్పుడు చదువబోయే 'నీతిమంతుడు'. ఒకరిని గురించి ఇంకొకరు చెప్పేదే సాక్ష్యం. అలాగే ఒకరిని గురించి మరొకరైనా, సంస్థలైనా, నాయకులైనా, పాలకులైనా ఇచ్చే కితాబు ఎన్నదగినదైయుంటుంది. ఇక బిరుదుల గురించి చెప్పనక్కరలేదు. లోకంలో ఎన్నో రకాలుగా ఉన్నతంగా జీవించే వారిని గురించి ఎంతో గౌరవించి మాట్లాడుట మనకు తెల్సిందే. ఎంత గౌరవించినా ఎదుటి వ్యక్తిని గురించి 'నీతిమంతుడు' అని చెప్పేందుకు సాహసించుట బహుకష్టతరం. చరిత్ర కలబోసిన గ్రంథం బైబిల్లో మాత్రం 'నీతిమంతుడు' అని ప్రభువైన యేసుక్రీస్తుని గురించి వ్రాయబడింది. అదే బైబిలు చాలామందిని నీతిమంతులంటుంది. వారికి యేసుకి మధ్య ఉన్న తేడా ప్రత్యేకమైంది.

దేవుడు చాలా మందిని వారి వారి క్రియలను బట్టి నీతిమంతులుగా బైబిలు ద్వారా సాక్ష్యమిచ్చారు. అందు నోవాహు నుంచి అబ్రహాము తదితరులెందరో పాత నిబంధనలో కన్పడతారు. మరియ భర్త, యేసు తండ్రియైన యోసేపు మొదలుకొని క్రీస్తుని నమ్మిన వారందరిని గురించి నీతిమంతులని దేవుడు ఇచ్చిన సాక్ష్యాన్ని ఆయా గ్రంథ రచయితలు నూతన నిబంధనలో వ్రాసారు. పాత, క్రొత్త నిబంధనల్లో కన్పడే నీతిమంతులు దేవుని వలన బహిరంగ పర్చబడ్డారు. ఇది క్రైస్తవులకు ఆశ్చర్యానందాలను కల్గించే విషయం. అందుకు బైబిల్లో వ్రాయబడిన వాటిపై వారికి పట్టుండాలి.

ఓ వ్యక్తిని గురించి మరోవ్యక్తి 'నీతిమంతుడు' అని 'పూర్ణ మనస్సుతో' సాక్ష్యమివ్వలేడన్నది ఎంతైనా నమ్మదగిందే. ఈ విషయం ముందే చెప్పుకున్నాం. యేసుక్రీస్తు మాత్రం అందుకు భిన్నం. అదెట్లు అన్పిస్తుందా?! యేసుక్రీస్తు సర్వమానవాళి పాపక్షమాపణ కొరకు రక్తం చిందించే సమయం ఆసన్నమైనప్పుడు జరిగిన ఓ సంభవమే అందుకు సాక్ష్యం. ఆయన 'నీతిమంతుడు' అని సాక్షమిచ్చి పలికినది సామాన్యురాలు కాదన్నది గమనార్హం. యేసుని శిక్షించే లేక విడిచిపెట్టే అధికారం కల్గిన వ్యక్తికి భార్య. ఓ ఘనురాలు యేసుని 'నీతిమంతుడు' అని సాక్ష్యమిచ్చినట్లు చరిత్రలో ఎవరిని గురించి ఎవరూ సాక్ష్యమివ్వలేదన్నది అనేకమంది క్రైస్తవపండితుల అభిప్రాయం. మన స్నేహితులైనా, తుదకు కుటుంబీకులైనా మన గురించి పూర్ణ మనస్సుతో నీతిమంతులమని చెప్పగలరా అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటే చాలు! జవాబు దొరికేస్తుంది. ఓ ఘనురాలైన స్త్రీ యేసుని గురించి చెప్పిన దేవుని మాటతో ఈ వివరణ మొదలైంది. 'నీతిమంతుడు' అని యేసుని గురించి ఆసాంతం వ్రాయబడిందేమీరిప్పటి వరకు చదివారు.

'నీతిమంతుడు' యేసుక్రీస్తు అని బైబిలు బయల్పరచిన విధానం అపూర్వం. ఆ 'నీతిమంతుడు' చిందించిన రక్తమే మాబోటి కోట్లాదిమందిని 'నీతిమంతులు'గా మార్చిందన్న బైబిలు సాక్ష్యమే. ఈ వచనం...

**ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా, నిర్హేతుకముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.**

★

యేసుక్రీస్తుని నమ్మిన వారియెడల దేవుడు ఏర్పరచిన ఆ ప్రణాళిక ఆయన ఉచిత కృప సుమా! మేం కోరలేదు. మా పుట్టుకకు వేల సంవత్సరాల క్రితమే జరిగిన సంభవమది. అట్టి ఉచిత కృపకు అందరూ అర్హులే! కేవలం యేసుక్రీస్తుని నమ్మితేచాలు, ఆ కృప లభ్యం! నమ్మాలంటే ఆచార వ్యవహారాలతో కాదుగాని, బైబిలు చెప్పినదాన్ని చదివి, గ్రహించి ఆచరించాలి. అందు మూఢభక్తి కి, మతమార్పిడికి తావేలేదు.

యేసుని నమ్మాలంటే కేవలం మనస్సు మారుటే. మతం మారుట కాదన్నది బైబిలును, అందున్న దేవుని సంకల్పాన్ని ఎరిగిన వారిమాట. మతం మనిషికి సంబంధించినది. హృదయం దేవునిది. అది మంచితోనిండాలి. ఆ మంచి దేవుని మాటలే గావాలి. ఆ మాటలు బైబిల్లో సంపూర్ణం. అందుకు సాక్ష్యంగా యేసుక్రీస్తు దేవుడొక్కడే 'మంచివాడు' అన్నారు. దాన్ని కాదనగల ఆస్తికులుంటారా?! ఉండరుగాక ఉండరు. అందువల్ల మంచివాని మాటలు ఆయనకు చెందిన మన హృదయాల్లోనిండాలి. హృదయం నిండినదానిబట్టి నోరు మాట్లాడుతుందని యేసు లోకానికి చెప్పారందుకే. మన హృదయాలు ఆయా మాటలతో నిండుతుండాలి.. భావితరాలకు అవి దిశా నిర్దేశాలుగావాలి. అట్టి ఘనమైన వాక్యాలున్న బైబిలు ద్వారా బ్రతుకుల్ని దిన దినం ప్రభావితం చేస్తూ మంచి పౌరులుగా తన'లోకాన' జీవింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము' అని క్రైస్తవులు స్తుతిస్తూనే ఉన్నారు.. ఉంటారు. లోకాన అలా జీవింపజేస్తూ, మరణాంతరం 'పరలోకాన' చేర్చే దేవున్నే మేం కలిగున్నామన్న నిరీక్షణతో జీవించే క్రైస్తవజీవితాలు లోకస్తులను ఆలోచింపజేయగలగాలి. అలా జీవిస్తేనే 'దేవుని పని' మన శరీరాల్లో మనం నెరవేర్చినట్లు. ఇది బైబిల్లో దేవుని మనసెరిగిన వారి మాట. క్రైస్తవులందరికి ఇది శిరోధార్యమవాలి. అప్పుడే యేసుక్రీస్తు 'నీతిమంతుడు' అన్పించుకున్నట్లే మనం కూడా నీతిమంతులమని 'నరలోకాన' అన్పించుకోగలం.

యేసుని బట్టి నీతిమంతులమని 'పరలోక' సాక్ష్యం మనకుండనే ఉంది. 'పరలోక' 'నరలోక' సాక్ష్యాలు రెండూగల క్రైస్తవ జీవితాలెంతో ధన్యకరములు. అట్టి జీవితాలు మనకు, మన మాటలు విన్న అందరికీ 'కడవరకు' ఉండేలా ప్రార్థిద్దాం.. సువార్త ప్రకటిద్దాం. నీతిమంతుడైన 'దేవునికి స్తోత్రము'.

బైబిల్లోగల ఇటువంటి అనేక నిగూఢాంశములను పాఠములుగా నేర్చుకునే అవకాశం కోసం 'క్రైస్తవనాడు'ను ఉత్తరాల ద్వారా సంప్రదించండి. దేవున్ని 'ఎరుగుటయే' నిత్యజీవం జాగ్రత్త సుమా! అపుడే సకలాశీర్వాదాలకు మన శరీరం నిలయమౌతుంది. అందుక్కారణం.. వాక్యరూపాన ఉన్న దేవుడే మనలో నిండుతుంటారు కాబట్టి. ఇది బైబిలిచ్చే భరోసా. పొందేందుకు క్రైస్తవులందరూ బైబిలు చదివి గ్రహించి ఆచరణలో చూపాలి.

# ప్రభుపదసేవ


శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

కరుణామయుడేసుని చెంతజేరి - ముకుళితహస్తములతో - శిరసువంచి
కృతజ్ఞతావందనముసల్పి - దానధర్మములాచరించు - ॥కరములు - కరములు॥
కల్వరి నాధుని ఉచిత రక్షణ సందేశమును - ఉజ్వలప్రేమను -
ఊరూవాడ సంచరించి సౌవార్త చాటు. ॥చరణములు - చరణములు॥
కటిక పేదనుగాంచి - ఆదరమున - ఆశ్రయమొసంగి - కనికరమున
జాలి చూపెడి - ॥నయనములు - నయనములు॥
కలుషహరుడు - కరుణానిథి - అఘములన్నియు క్షమియించి - రక్షించునని
విశ్వసించి - హృదయార్పణగావించెడి - ॥హృదయం - హృదయం॥
కర్మపాపములన్నియు కడిగి - పరమార్థమొసగెడు - శ్రీయేసుని కొరకై
ఇల జీవించెడి - ॥కాయం - కాయం॥
కాంతి ప్రకాశిత మహిమా స్వరూపుని - ప్రతి దినం సేవించి - తరతమ భేదములేక
అందరి కొరకై వేడుకొనెడి - ॥ప్రార్థన - ప్రార్థన॥

## టివి ప్రసంగాల్లో వీరిలా అన్నారు!



### దయ్యాలు తప్ప మరేం కనబడవా?!

చాలామంది సాక్ష్యాలు చెబుతూ దెయ్యాలు కనబడ్డాయనే చెబుతారు. దేవుడు గాని, సిలువ గాని కనబడిందనరు. ఎందుకంటే నేడెక్కువమంది దెయ్యాలతోనే సహవాసం చేస్తుంటారు. వాటి గురించే ఆలోచిస్తుంటారు. అందుకే దెయ్యాలను గురించే ఎక్కువగా సాక్ష్యాలు చెబుతారని బిషప్ జాన్ పి. లాజరస్ (రాజమండ్రి) అన్నారు.



◆ యేసుక్రీస్తు సేవకు ఆటంకులు శరీర స్వస్థతలు కోరుకునేవారే!

◆ క్రైస్తవ్యం విస్తరించకపోవడానికి కారణం ఇతరులు కాదు. చర్చిల్లో ముందు వరుసలోనున్నవారు. పుట్టుక నుంచి క్రైస్తవులనిపించుకుంటున్నవారు. క్రైస్తవులమంటూ జీవితాలను దిద్దుకోని వారు. సంఘంలో ప్రముఖులమంటూ సంఘాన్ని మోసం చేస్తున్నవారు. క్రైస్తవులంటూ ఆఫీసుల్లో పనిచేస్తూ తతిమావారు యేసుని నమ్మేందుకు అడ్డుబండగా కనిపించే క్రియలు చేసేవారు. ఇలా అనేకరకాలుగా నామకార్థంగా జీవించే ప్రతీవారూ సేవకు అడ్డబండలే. నాతోటి ప్రియ సేవకులారా! ఆటంకాలను అధిగమిస్తూ ముందుకు సాగడమే మీకున్న లక్ష్యంగావాలి - బ్రదర్ పి.సతీస్ కుమార్ (హైద్రాబాద్).



● దేవుడు మనల్ని స్మార్ట్‌గా ఉండమంటుంటే, మనమేమో ఫోన్లను స్మార్ట్‌గా చేసేస్తున్నాం. మనం మాత్రం రఫ్‌నెస్‌గా మారిపోతున్నాం.

● ప్రపంచానికి దీవెన రాజకీయవేత్తలవల్లో మరెవరివల్లో రాదు. ప్రపంచానికి దీవెన యేసుని అంగీకరించిన యవ్వనబిడ్డలవలె వస్తుంది. (ప్రసంగంలో సందర్భాన్నిబట్టి చెప్పిందీమాట)

● బోధకుల గురించి మాట్లాడుతూ.. ఇదిగో నిన్ను అలా దీవిస్తాడు, ఇలా దీవిస్తాడు అంటున్న బోధకులెక్కువైపోయారు. అలాగే చెయ్యేస్తే పడిపోయేవారు ఎక్కువగా ఉంటున్నారని, అలా చెయ్యేస్తే పడిపోవడమేంటనీ ఆశ్చర్యాని వ్యక్తపరిచారు డా.జాన్ వెస్లీ (రాజమండ్రి).

### సమృద్ధి అన్నది ప్రార్థన, ఉపవాసములతో రాదు. నిబంధనతో వస్తుంది.



◆ దేవుడు అబ్రహాముతో అవి (ప్రార్థన, ఉపవాసాలు) చేస్తేనే దీవిస్తానన్నాడా? లేక నేను చెప్పిన 'నిబంధన'ను పాటిస్తే అభివృద్ధి చేస్తానన్నాడా? నిబంధననుబట్టే సమృద్ధి కలుగుతుంది. మనం దేవుని సేవకై మనకున్నది ఇస్తూ, విత్తాలి.. కోయాలి.. ఇవ్వబడుతుంది! ఈ నిబంధనా వాక్యాన్నిబట్టే సమృద్ధి కలుగుతుంది. కొరింథీయులకు వ్రాసిన పత్రికలో ఇలా ఉంది - కొంచెం విత్తితే కొంచెం పంటనే కోస్తాడు. ఎక్కువ విత్తువాడు సమృద్ధిగా కోస్తాడు. 'సమృద్ధి' పొందేది మన చేతుల్లోనే ఉందన్నారు డా.సామ్యూల్ ఆర్.పట్టా (హైద్రాబాద్).

# ఇవి చర్చి బిల్డింగులా! ఫంక్షన్ హాల్లా?!

❑ ఇష్టానుసార రేట్లతో.. బెంబేలెత్తిస్తున్న వైనం!


❑ సామాన్యులకు అందుబాటులోలేని ధరలు

❑ ఇంకా అనేక చిత్రవిచిత్ర నిబంధనలతో పాస్టర్లకు, విశ్వాసులకు చుక్కలు చూపిస్తున్న వైనం.

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ చర్చిలుగా పిలువబడుతున్న వాటిలో అత్యధికశాతం పై వాటికి సాదృశ్యంగా కనబడుతున్నాయనుట వాస్తవం. సంఘాల్లో వ్యాపారధోరణి ప్రబలిపోవుటను అనేకమంది సేవకులు, సంఘ విశ్వాసులు తప్పుపడుతున్నారు. దేవుని సేవలో అంతర్భాగమైనవిగా ఉండాల్సిన సంఘ నిర్మాణాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోవుటను చూసి పలువురు అసహ్యించుకొంటున్నారు. వాక్యంలో పట్టున్నవారు వారిని సమర్థిస్తున్నారు వ్యాపార ధోరణిలో కొట్టుమిట్టాడుతున్న చర్చిలను గురించి "సంఘాలు - వాటిరేట్లు" అని 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలుపబోతోంది. అవేంటో.. వాటి రేట్లేంటో చూస్తే అన్ని సంగతులు.. అందరికీ తెలియగలవు

– బ్రదర్ వైకెయార్.

# శామ్ సూక్తులు


ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటీ,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

❋ ఆయుధాలు తమంతట తాము హాని కలిగించవు గాని నీ కోపం వాటి వలన ప్రమాదంగా మారుతుంది.

❋ దేవుడంటే నీకు ఇష్టం. కాని, దేవునికి నీవు ఇష్టంగా ఉన్నావా? ❋ భక్తి, విద్యాబుద్ధులు నేర్పిన వారిని ఎక్కిరించకు అవి శాపమై నిన్ను వెక్కిరింతలపాలు చేస్తాయి.

❋ ఒక మంచి పని చేసి ఊరుకో, ఫలితం కోసం ఎదురుచూడకు, కాని దాని ఫలితం ఊరులో నిన్ను గొప్పచేస్తుంది. ❋ ఒక అవకాశం చేజారిపోతే కన్నీరు పెట్టకు మరొక అవకాశం చేజారకుండా జాగ్రత్త తీసుకో.

❋ వినుట ఒక మంచిగుణం, మాటలాడటం ఒక మంచి నైజం, ప్రార్థించుట ఒక భక్తుని ధర్మం.

❋ 'మరణము' అపవాది మానవునికి తెచ్చిన శాపం. కాని ఆ శాపాన్ని ఆశీర్వాదముగా మార్చి దేవుడు మనలను తన దగ్గరకు తీసుకొనే సాధనం.

❋ చేతులు జోడించి నమస్కరించే వారికి అందరూ చేతులెత్తి నమస్కరిస్తారు.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



## ఇచ్చుట దైవత్వం

మీ ఈవిని ఆపేక్షించి ఇచ్చుటను గూర్చి నే చెప్పట్లేదు. మీరు మరింత ఆశీర్వదించబడాలని నేనెంతో కోరుతూ ఇచ్చుటలో మీరందరూ ఎంతో వర్థిల్లాలని ఆపేక్షిస్తున్నా. అందుక్కారణం ఒక్కటే 'ఇచ్చుటన్నది దైవత్వం'. దేవుడు మనల్ని ఎంతో ప్రేమించారు. మనల్ని బట్టే లోకాన్నీ ప్రేమించారు. మనమే లేకుంటే ఈ లోకంతో ఆయనకేం పని? ఆలోచించండి! ఈ లోకము, అందున్న సమస్తాన్ని మనకోసం చేసి మనల్ని దానికి అధిపతులనుగా చేసిన దేవుని ప్రేమను ఏమని వర్ణింపగలం? వర్ణించేందుకు ఈ మాటలూ... చేతలూ చాలవు. అనేక సంభ్రమాశ్చర్యాలకు నిలయమైన ఈ లోకాన్ని మనకు ఆయన ఉచితంగానే ఇచ్చారు. మనకు ఈ లోకంలో ఉన్నవన్నీ ఎంతో అవసరమని ఇప్పుడు మనం తెలుసుకుంటున్నాం. మనం పుట్టక మునుపే అవి మనకవసరమని తెలిసి, వాటిని సృజించిన ఆయన తండ్రిప్రేమ ఎట్టిదో అందరూ ఎరగాలి. మన అవిధేయతను బట్టి ఆయన తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి మన నిమిత్తం ఆయనకు ప్రాయశ్చిత్తం చేసారు. ఇది లేఖన సత్యం. తద్వారా మనల్ని రక్షించారు. అట్టి స్థితిలో కూడా దేవుడు మనల్నేమీ అడగలేదు. బైబిల్లో కొందర్ని కొన్ని విషయాలు దేవుడు అడిగినట్లు చూడగలం. అందులో కూడా ఆయన మన మేలునే కోరారు. సృష్టి అంతా కూడా దైవత్వాన్ని పుణికిపుచ్చుకొని మనల్ని ఏమీ అడగక, మనకోసం ప్రతీదీ ఇస్తూనే ఉంది. సృష్టికి తెలిసింది 'ఇచ్చుట దైవత్వం.' ఆయనకు స్వరూపాల మైన మనలో ఎందరికి తెల్సు ఇచ్చుటంటే? ఇచ్చుటలో ఉన్న హాయి నెరిగినవారే ఈ లోకంలో సుఖసంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లగలరు. అందుకు వారికి ఈ లోకంలో ఏమీ ఉండక్కర్లేదు. వారిని ఈ లోకంలో కనిన దేవుడు వారి హృదయాల్లో ఉంటే చాలు! ఆ దేవుని గురించి వారు నిత్యం ఎరుగుతూ, తామెరిగినదాన్ని ఆచరిస్తేచాలు. అందుకు మనందరికి దేవుడు చూపిన సులు వైన మార్గం 'బైబిలు ధ్యానం.' అది చేస్తేచాలు 'ఇచ్చుటన్న దైవత్వాన్ని' మనలో పరిపూర్ణంగా నింపుకోగలం. అందుకు మనకు సహాయకులు మన ప్రభువైన యేసుక్రీస్తువారే. 'దేవునికి స్తోత్రము'.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| | |
|---|---|
| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
| Andhra Bank | State Bank of India |
| *Current A/C* : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల మాట



# శ్రమల్లో ఆశీర్వాదం!

'శ్రమ' వినడానికే భయపడే పదం. ఎవరూ శ్రమలు రావాలని కోరుకోరు. అంత సాహసం ఎవరూ చెయ్యలేరు. ఇది లోక సహజం. అందుకే ప్రపంచంలో ఈ మాటంటే అనేకులకు నచ్చదు, ఇష్టపడరు కూడా. ఎవరైనా ఆశీర్వాదానికి పాత్రులయేందుకు ఇష్టపడతారేగాని, శ్రమలపాలగుటకు అసలు ఇష్టపడరు. అందుక్కారణం... 'శ్రమ' అనేది ఏ రూపంలో వస్తుందో, ఏం చేస్తుందోనన్న భయం. కొందరు ఏవైనా శ్రమలొస్తే ఆ శ్రమలకు దేవుడే కారణమని తెగ బాధపడిపోవుటా చూస్తుంటాం. ఇంకొందరైతే 'ఛ.... ఎప్పుడూ ఇదేం బతుకురా బాబు, ఎప్పుడూ ఏదో శ్రమ' అని బాధపడిపోవుటా మనకు తెలిసిందే. మరికొందరు దేవునిపై విశ్వాసం ఉంది బ్రదర్ కానీ శ్రమలు వెంటాడుతున్నాయి అని నిరుత్సాహపడుటా చూస్తుంటాం. ఇదీ నేడు క్రైస్తవేతరులేగాక అనేకమంది క్రైస్తవుల జీవితం కూడాను. దేవుని ద్వారా ఆశీర్వాదం పొందుటకు ఇష్టపడేవారు ఆయనను బట్టి శ్రమపడుట తగదాయని ప్రశ్నించుకోరు. అలాగని నిత్యమూ శ్రమలను అనుగ్రహించుట దేవునికి ఇష్టముండదు. తన కుమారులు ఎప్పుడు సుఖసంతోషాలతో అనేకులకు మాదిరికరంగా ఉండాలనే దేవుడు చూస్తారుగాని శ్రమలపాలు చేయుటకు ఇష్టపడరు. ఈ విషయం అనేకమంది క్రైస్తవపండితుల ప్రసంగాలలో చెప్పుటా వింటున్నాం.

ఉదాహరణగా బైబిల్‌లో యోబుగ్రంథంలో చూడగలం. యోబు లోక ఆశీర్వాదాలతో వర్ధిల్లుచుండేవాడు. కొంతకాలం శ్రమ తరువాత మరలా రెండింతల ఆశీర్వాదం పొందినట్లు చూస్తాం. ఆశీర్వాదం గురించి ఎక్కువగా చర్చించలేదు గాని ఆయనపడ్డ శ్రమలలో ఎన్నో విషయాలు చర్చించబడినట్లు మనమా గ్రంథంలో చదువగలుగుతున్నాం. యోబు శ్రమలద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నారు, నేర్చుకున్నారు. దేవుని పక్షంగా ఆయనకు సహాయం చేసేవారు ఎవరూ లేరని గ్రహించగలిగాడు. చివరకు భార్యకూడా విడనాడింది. ఈ ఉదాహరణ ద్వారా శ్రమవచ్చినప్పుడు మనకు మేలు చేసేవారికంటే కీడుకు ప్రోత్సహించేవారే అధికులవుతారని గ్రహించగలము. శ్రమలు ఎవరికైనా పాఠాలు కావాలేగాని గుణపాఠాలు కారాదు. దేవుడు శ్రమలను అభివృద్ధి నిమిత్తమే మనకు అనుగ్రహించారేగాని నాశనమగుటకు కాదన్నది ఎరుగుట ఎంతో ఆశీర్వాదకరం. అలాగే శ్రమ అనేది కొంతకాలమేనన్న విషయం కూడా మనం నిరంతరం గుర్తుంచుకోవాలి. ఒకవంతు శ్రమ మనకు వచ్చిందంటే వెనువెంటే రెండింతల ఆశీర్వాదం పొందగలమని యోబు ద్వారా తెలుసుకోగలం. ఏమంటారు! శ్రమలు వస్తే దేవుని దూషించుట మాని ఆయన చిత్తాన్ని గ్రహించాలి. తద్వారా ఆశీర్వాదాన్ని పొందుటకు పాత్రులమవాలి.

వక్రీస్తునందు విశ్వాసముంచుటమాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను.

ఇలా అందుకు సంబంధించిన ఎన్నో వచనాలు బైబిల్లో దేవుడు మనం శ్రమల్లో బలపడేందుకు వ్రాయించి ఉంచారు.వాటిని చదివి ఆచరణలో చూపితే చాలు. లోక, పరలోక ఆశీర్వాదాలన్నివి వాటంతటవే మన కాళ్ల దగ్గరకు వస్తాయి. మనం కాళ్ళు ఈడ్చుకుంటూ వాటికోసం వెంపర్లాడక్కర్లేదు.

వప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి

క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి.

క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.

క్రీస్తు శ్రమల్లో సంతోషించేవారిని 'ధన్యులని' దేవుడే అనుట ఎంత ఆశీర్వాదమోగదా. 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?!:**

క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



రాజు (యేసు) ను జనులందరును కూడి దేవుని మందిరమును ప్రతిష్ఠ చేసిరి - బైబిల్

# సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పునఃప్రతిష్ఠోత్సవము

**విజయనగర బాప్టిస్టు సంఘ చరిత్ర టూకీగా..!** (22 నవంబర్ 2016)

విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో అంతర్భాగంగా ఉన్న విజయనగరాన్ని 34 మండలాలతో క్రీ.శ.1979 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయనగరం జిల్లాగా ఏర్పాటు చేసింది. అంతకు ముందే అనగా క్రీ.శ.1875లోనే విజయనగరంలో ప్రభువు తన పరిచర్య కోసం మిషనరీలను పంపారు. తద్వారా ఏర్పడిందే సుమారు శతాబ్దంన్నర పైబడిన చరిత్రున్న అతి పురాతన సంఘంగా పేరొందిన సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ సంఘం. మొదట్లో దీన్ని 'తెలుగు బాప్టిస్టు సంఘం' అని పిలిచేవారు. ఆ తరువాత చరిత్రే ఇక మీరు చదువబోయేది.

## విజయనగరం నందు బాప్టిస్ట్ సంఘ సేవ ప్రారంభం (క్రీ.శ.1875)

( The beginning of Baptist Church Ministry in Vizianagaram)

విజయనగరంలో ప్రథమ బాప్టిస్ట్ 1875లో స్థాపించబడినది. ఆదిలో ఈ సంఘమును సైనిక సిబ్బందికి చెందిన డాక్టరు పార్కల్ మరియు దాస్ అంతర్వేదిగారు నడిపించేవారు. భీమిలి నుండి రెవ.శాన్‌ఫోర్డ్‌గారు అప్పుడప్పుడు వచ్చి పరిచర్యలో సహకరించేవారు. 1889లో రెవ.శ్రీమతి హెగెన్స్ మొదటి స్థానిక మిషనరీలుగా నియమించబడ్డారు.

అదే సంవత్సరం ఆమె కుమార్తె మిస్ లోటన్ వచ్చి తన తండ్రికి విజయనగర సువార్త ఆనాటి (సి.బి.యం.మిషనరీ బంగ్లా, విజయనగరం) పరిచర్యలో సహకరించారు. రెవ.శాన్‌ఫోర్డ్ గారు తన 51వ సం॥ కాలంలో ఎక్కువగా విజయనగరం ఫీల్డ్ అభివృద్ధికై కృషిచేసారు. రెవ.ఎస్.ఆర్.సి. ఫ్రిమోన్‌గారు కొద్దికాలం (1906 వరకు) సేవ చేసారు. అనంతరము రెవ.కోరెగారు ఫీల్డ్ బాధ్యతలను స్వీకరించారు. 1909లో మిస్ లౌరాపెక్ సేవచేయుటకు వచ్చి 1912లో ప్రభువునందు నిద్రించారు.

విజయనగర బాప్టిస్ట్ సంఘం 1875 సెప్టెంబరు 10వ తేదీన స్థాపించబడి చాలా కాలం "తెలుగు బాప్టిస్ట్ సంఘ"మని పిలువబడినది. ప్రప్రథమముగా ఐదు కుటుంబాలు మాత్రము కలిగి పదకొండుమంది సంఘసభ్యులుండిరి. వారు శ్రీమతి & శ్రీ సి.ఆర్.పార్కర్, శ్రీమతి & శ్రీ గిల్స్, శ్రీమతి & శ్రీ జోర్డన్, శ్రీమతి & శ్రీ పుల్లిన్ షా, శ్రీ పాలస్, శ్రీ జోసఫ్‌శాంబ్ సహోదరులు, శ్రీ బి.మహంతి, సంఘస్థాపకులు, సర్జన్ మేజన్, డాక్టర్ సి.ఆర్.పార్కర్ మొదలైనవారు.

ఈ సంఘ స్థాపనకు కెనడా మిషనరీలు డాక్టర్ జాన్ మెకార్లిన్ గారు, రెవ.డబ్ల్యు.బి.బాగ్స్‌గారు, రెవ.జి.చర్చిల్ గారు ఆహ్వానింపబడిరి. డాక్టర్ సి.ఆర్.పార్కర్ గారు డీకన్ బోర్డు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. ఆలయము అప్పటికి లేనందున డాక్డర్ పార్కసగారి యింటిలోనే ఆరాధనలు జరుగుచుండెను. ఆలాగు రెండు నెలలు మాత్రము జరిగిన పిదప 1875 నవంబరు 19-22 తేదీలలో సంఘ బాధ్యతలను భీమిలి నుండి వచ్చిన డా.రెవ.ఆర్.శాన్‌ఫోర్డ్ గారికి అప్పగించిరి. డా.శాన్‌ఫోర్డ్‌గారు సంఘమును అన్ని కోణములలోను అభివృద్ధిచేసి అనేకులకు బాప్తిస్మమిచ్చి సంఘ సభ్యులుగా చేసిరి. డా.శాన్‌ఫోర్డ్‌గారు "సప్త సేవకులు"గా పిలువబడిన కెనడా మారిటైమ్స్ బాప్టిస్ట్ మహాసభకు చెందినవారు. ఆ దినాలలో దేశీయ నాయకులలో ఎన్నదగినవారు శ్రీమతి & శ్రీ దుద్దే సామ్యేల్ గారు. వీరే విజయనగర బాప్టిస్ట్ సంఘ చరిత్రలో ప్రప్రథమ క్రైస్తవులు, జాతీయనాయకులు అని చెప్పాలి.

## సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ దేవాలయ నిర్మాణం... 10 జూలై 1910

(Construction of SMB Church Building)

ఈ సంఘం స్థాపించబడిన దినాల్లో డా.పార్కర్‌గారి యిల్లే మందిరము. పిదప లండన్ మిషన్‌వారు నిర్మించిన చిన్న కట్టడాన్ని మందిరంగా వాడుకున్నారు. ప్రస్తుతమున్న కట్టడము 1910లో కట్టబడి అదే సంవత్సరము జూలై 10వ తేదీన దానిలో బహువైభవముగా ప్రతిష్ఠిత ఆరాధన జరిపించబడెను. ఈ ఆలయంలో అనేకసార్లు ఉత్తర అసోసియేషన్ సభలు, ఉత్తర అసోసియేషన్ శతవార్షికోత్సవములు జరిపించబడ్డాయి. ఈ ప్రాచీన దేవాలయం ప్లాటినమ్ జూబ్లీ జరిపించుకొంది. 22-11-16 నుంచి కనుమరుగౌతుంది.



## జ్ఞాపకాలు!

సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ సంఘ నిర్మాణం ప్రారంభమైన గతేడాదినుంచి ఇప్పటివరకు ఉన్న ఫోటోలను ప్రక్కన ఇవ్వడమైంది. అవి నిర్మాణం ఏ ఏ దశల్లో ఎలా సాగిందో సంబంధించిన అందరికి తెలియజేస్తాయి. ఈ ఫోటోలు ఆ యా దినాల్లో 'క్రైస్తవనాడు' తీసినవి. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్మాణ విశేషాలను అవి చెప్పకనే చెబుతాయి - ఎడిటర్, 'క్రైస్తవనాడు'.


































తేదీలవారీగా నిర్మాణ విశేషాలను తెలిపే ఫోటోలు ('క్రైస్తవనాడు' ఫైల్)





సంఘం అంతర్భాగం

సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ 22-11-2016 తేదీన ప్రారంభోత్సవానికి కొద్ది గంటల ముందున్న రూపం ఇలా.!



## సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ సంఘ చరిత్రపుటల్లో దాగియున్న ముఖ్యఘట్టాలు, ఆత్మీయ మైలురాళ్ళు

( The Important Incidents and Milestones in the History of SMB Church)

- ఎస్.ఎం.బి.సంఘ స్థాపన : క్రీ.శ.1875 సెప్టెంబర్ 10.
- ఎస్.ఎం.బి.ప్రారంభ సభ్యులు మొత్తం 11 మంది.
- ఈ సంఘ వ్యవస్థాపక సి.బి.యం.మిషనరీలు : రెవ.రూఫస్ శాన్‌ఫోర్డ్, డా॥హెచ్.సి.కోరేగారు.
- ఎస్.ఎం.బి.సంఘ ప్రధమ తెలుగు కాపరి మరియు సువార్తికులు : పాస్టర్ బొమ్మిడి తాతయ్యగారు.
- నేడున్న దేవాలయ సంఘ స్థలాన్ని రెవ.శాన్‌ఫోర్డ్ దొరగారు 2000/- రూపాయలకు కొనుగోలు చేసారు.
- నేడున్న ఎస్.ఎం.బి.దేవాలయ కట్టడాన్ని 1910 జూలై 10వ తారీకున దేవుని మహిమార్థమై ప్రతిష్ఠ చేసారు.
- ప్రారంభ దినాల్లో ఎస్.ఎం.బి.దేవాలయంలో విద్యుత్ లేని కారణంగా 14 పెద్ద కిరోసిన్ ఆయిల్ దీపాలు వెలిగించేవారు.
- ఫ్యాన్లులేని ఆకాలంలో దేవాలయంలో చల్లని గాలి కొరకు (పంకాపుల్లర్స్) చేతితో పంఖాలు లాగేవారు.
- ఎస్.ఎం.బి.సంఘాన్ని ప్రారంభ దినాల్లో "తెలుగు బాప్టిస్ట్ ఆలయం" అని పిలిచేవారు.
- ఈ దేవాలయ నిర్మాణానికి సి.బి.యం. దాత టి.యస్.సిమ్స్ ఇచ్చిన భారీ విరాళాన్ని బట్టి ఆనాటి మిషనరీలు, స్థానిక సంఘం వారు "సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిగా" నామకరణం చేసారు.
- ఎస్.ఎం.బి.సంఘకాపరి చరిత్రలో నాలుగు దశాబ్దాలపాటు (40 సంవత్సరాలు) కాపరి పరిచర్యచేసిన తెలుగు కాపరి ఆణిముత్యం రెవ.పెన్నాడ జోసఫ్ పాస్టరుగారు.
- ఎస్.ఎం.బి.సంఘ జాతీయ మూలపురుషుడు : శ్రీదుద్దే సామ్యేల్, వారి సతీమణి ఎమియమ్మగారు.
- ఎస్.ఎం.బి.సంఘ చరిత్ర పుటల్లో సుదీర్ఘకాలంపాటు సంఘ అధ్యక్షులుగా ఉన్నవారు : శ్రీ ఆర్.నోబుల్ జాన్‌గారు.
- 1934 ఎన్.సి.బి.కన్వెన్షన్ ఎస్.ఎం.బి.సంఘమునందు జరిపించబడినది.
- ఆ కన్వెన్షన్ నందు "బాప్టిస్ట్ సంఘారాధన" వ్రాతపతిని సభకు సమర్పించగా సుదీర్ఘ చర్చ తరువాత ఆమోదించబడినది.
- ఈ ప్రతినిప్రవేశ పెట్టినవారు ప్రొ.ముత్యాల థియోఫిలస్ గారు, కాకినాడ.
- ఎస్.ఎం.బి.సంఘానికి సెక్స్‌టన్స్‌గా దీనపరిచర్య చేసినవారు సహో.శ్రీ.కె.రామస్వామి, నల్ల తవుడు (యోసేపు).
- ఎస్.ఎం.బి.సంఘ వజ్రోత్సవ మహోత్సవం 10-07-1985 సం॥నాడు ఘనంగా జరిపించబడెను. 1910-1985
- రెవ.పి.తియోఫిలస్‌గారు వజ్రోత్సవ మహాసభలకు ముఖ్య ప్రసంగికునిగా, ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు.
- విజయనగరం తెలుగు బాప్టిస్ట్ ఆలయంగా ఉన్న కాలంలో సి.బి.యం.మిషనరీ పితామహులు (1889) రెవ.హిగ్గెన్స్ దంపతులు, మిస్ హెలీనా బ్లాక్‌డర్ ప్రారంభ పరిచర్య చేసారు.
- విజయనగర ఎస్.ఎం.బి.సంఘ చరిత్రలో మదర్ థెరిసా వంటి మిషనరీ లేడి : మిస్ ఫ్లారెన్స్ క్లార్క్
- కంటోన్‌మెంట్ బాప్టిస్టు నూతన సంఘ స్థాపన ప్రతిపాదన తీర్మానాన్ని ఈ తల్లి సంఘంలోనే తేదీ 08-07-1961 నాడు ఆమోదించడం జరిగినది. దీనికి ప్రథమ కాపరి రెవ.ఆర్.ఎస్.జాన్ గారు.
- ఎస్.ఎం.బి.సంఘ ప్లాటినమ్ జూబ్లీ మహోత్సవమునకు తేదీ 14-07-2007 నాడు ఉత్తర మాండలిక సభ ప్రతినిధులు హాజరైరి. ఈ మహోత్సవం కన్వీనర్ సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపించబడినది.



ఎం.జోసఫ్ ప్రకాశ్
పాస్టర్ & ప్రెసిడెంట్



'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్.జాన్
సెక్రటరీ



రెవ.ఎం.ఎ.నాయుడు
ట్రెజరర్

సంఘ నిర్మాణంలో శ్రమలెన్ని ఎదురైనా మొక్కవోని దీక్షతో వాటన్నిటిని అధిగమించి కేవలం ఏడాదిన్నరలో ప్రారంభోత్సవం జరిగేందుకు కారకులైన సంఘపెద్దలు, విశ్వాసులు ఎంతైనా అభినందించదగిన వారు. మరిముఖ్యంగా ఇంతటి బృహుత్తర కార్యము నిర్విరామంగా జరిగేందుకు కారణం - 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ తెగువతోబాటు ఆయన మాటని మన్నించిన విశ్వాసుల ప్రార్థనాపూర్వక సహకారాలు. నిర్మాణంలో సంఘ అవసరాన్నిబట్టి మార్పులు, చేర్పులు చేస్తూ తుదకు ఈ రూపం తీసుకొచ్చేందుకు కారణమైన డా.ఆర్.ఎస్.జాన్ గారి అపారమైన అనుభవముతో కూడిన ఆలోచనలను కన్స్‌స్ట్రక్షన్ లో కనబరిచిన యువకులైన ఇంజినీరు బాలాజీ గారు అభినందనీయులే - విజయనగరం ప్రాంత కాపర్లు, విశ్వాసులు, ఫెలోషిప్ పెద్దలు.



బాలాజీ
ఇంజినీరు

దేవుని మందిరమును ఆనందముతో ప్రతిష్ఠించిరి - బైబిల్

# తరాల చరిత్రకు సాక్ష్యాలే ఈ మందిరాలు!

**◆ తాత పేరు చెప్పగలం.. ముత్తాత పేరూ చెప్పొచ్చు.. ముత్తాతకు నాన్న పేరో?!..... సంఘ చరిత్ర తిరగేస్తే తెలుస్తుంది. అదీ ఇటువంటి సంఘ నిర్మాణాల ద్వారా క్రైస్తవ సమాజానికి జరిగే ఓ మేలన్నది నిర్వివాదం.**

అతి ప్రాచీన చరిత్ర కలిగిన దేశం మనది. ఎందరో రాజులు, కవులు, కళాకారులకు నిలయమైన దేశం. ఈ దేశాన్ని విదేశీ చరిత్రకారులు దర్శించారు. చరిత్రను లిఖించారు. వాటిని బట్టే ప్రఖ్యాత విద్యాలయాలకు నిలయం ఈ దేశమన్నది ప్రపంచమెరిగింది. అంతేనా! రత్నాలు రాసులుగా పోసి అమ్మిన దేశమనీ పేరొందింది. విదేశీయులతో వ్యాపార సంబంధాలను క్రీస్తు పూర్వం నుంచే కలిగుందీ దేశం. అందువల్ల మానవ చరిత్రను ఆమూలాగ్రం తెలిపే బైబిలు గ్రంథంలో మనదేశం పేరు హిందూ దేశంగా నమోదైంది. అందుకు దేవునికి స్తోత్రము. దేశ చరిత్రలను ఆ యా చిత్రకారులు రాసిందాన్ని బట్టి తెలుసుకుంటున్నాం. ఆ చరిత్రలు పాలకుల కుటుంబాల గురించే అత్యధికశాతం తెలిపేవన్నది వాస్తవం. కాని, క్రైస్తవ సంఘాలు అందుకు భిన్నంగా దైవారాధనతోబాటు కుటుంబ చరిత్రలనూ గ్రంథస్తం చేసేందుకు తోడ్పడ్డాయి. అందువల్లే **మన తాతకు, ముత్తాతలకూ గల పేర్లను నేడెందరో చెప్పగలుగుతున్నారు. "ఇది క్రైస్తవ సమాజానికి సంఘాలిచ్చిన సౌభాగ్యం."** అటువంటి సంఘాల్లో ఉత్తరాంధ్రకు చెందిన సిమ్స్ మెమోరియల్ బాప్టిస్టు సంఘానిదో ప్రత్యేకత! క్రీస్తుశకం 1875 సం॥లోనే స్థాపించబడిందీ సంఘం. కూడుకొనేది అప్పటి డీకన్ బోర్డ్ అధ్యక్షులు డా.పార్కర్ ఇంటిలోనే. అలా ఆ ఇంట్లోనే ఆరాధన రెండు నెలలు జరిగింది. ఆ తర్వాత డా.శాన్‌ఫోర్డ్‌కు సంఘ బాధ్యత అప్పగించబడింది. ఆయన అనేమందికి బాప్తిస్మాలిస్తూ సంఘస్తులను చేసారు.. దేవునిలో బలపరచారు. నాడు ఓ ఇంటిలో ఆరంభమై.. లండన్ మిషన్‌వారి చిన్న కట్టడానికి మారి.. తదనంతరం క్రీ.శ.1910లో నిర్మించబడిన మందిరంలోనే నిన్నటి వరకూ ఆరాధనలు జరిగాయి. నేడు ఆ మందిరమూ మార్పుచెంది ఎలా అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కంటికి కనబడుతూనే ఉంది. భవిష్యత్ తరాల్లో మరెన్ని మార్పులకు నోచుకుంటుందో మనం చెప్పలేం. కాని, మన పూర్వీకుల పేర్లనుంచి భావితరాల పేర్లను గ్రంథస్తం చేస్తూనే ఉంటుంది. **నేటి యవ్వనస్తులతోబాటు భవిష్యత్ తరాల్లో జనించే వారు ఏ యే దేశాల్లో స్థిరపడినా.. వారి పూర్వీకుల గురించైనా, ఆ పూర్వీకుల యెడల దేవుని చేసిన కార్యాలను గురించి తెలుసుకోవాలన్నా సంఘ చరిత్ర పుటలను తిరగేయాల్సిందే.** అలాగే తమ ముందు తరాలవారు దేవునికోసం ఏ యే కార్యాలు చేసి తమ తరాలకు ఇన్ని దీవెనలు తెచ్చారోనన్నది తెలుసుకునేందుకు సంఘచరిత్రే దోహదపడుతుందన్నది 'సత్య' దూరం కాదు. మనం దేవుని కోసం, దేశం కోసం చేసిన సేవలే.. మనకూ.. మన పిల్లలకు దీవెనలని నిరంతరం గుర్తుంచుకోవడమే క్రైస్తవ జీవితం. అలాంటి జీవితాలు మనందరికీ దయచేసిన 'దేవునికి స్తోత్రము' - ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

## కృతజ్ఞతలు!

గతేడాది నూతన చర్చి బిల్డింగ్ నిర్మాణ ప్రారంభానికి ముందు నెలల నుంచీ 'క్రైస్తవనాడు' పేపరును ప్రతినెల తమ ప్రార్థనా సహకారాలతో బలపరుస్తున్న సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్ గారు శ్రీమతి ఆశాజాన్ గార్కి మరియు కుటుంబీకులకు, సంఘ ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు గారు శ్రీమతి మేరీ నాయుడు మరియు కుటుంబీకులకు, సంఘ పెద్దలకు, విశ్వాసులకు, సంఘకాపరి రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ తదితరులకు ఈ సందర్భానా మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. మా కుటుంబ ప్రార్థనల్లో మిమ్మల్ని గుర్తుచేసుకొంటున్నామనీ తెలుపుతున్నాం

- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతులు మరియు కుటుంబీకులు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

6 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-30 నవంబర్ 2016

# క్రీస్తు యొక్క వధువు

**ప**రిశుద్ధ గ్రంథం క్రొత్తనిబంధనలో సంఘముయొక్క ప్రారంభము మరియు దాని నిర్మాణము గూర్చి ఎంతో బాగా తెలిసుకోగలము. సంఘమనగా యేసుక్రీస్తు శరీరమైయున్నది. నీవు నేను మరియు రక్షణ పొందిన ప్రతి విశ్వాసి సంఘములో భాగముగావున్నాము. సంఘము అనేక రీతులుగా పోల్చబడి (సాదృశ్యముగా) యుండుట మనము దేవుని వాక్యములో చూడగలము.

**సంఘము యొక్క సాదృశ్యములు**

క్రీస్తుశరీరము - ఎఫెసీ 1:22-23, కొలసీ 1:24
పరిశుద్ధుల సమాజము - కీర్తన 89:7
యధార్థవంతుల సభ - కీర్తన 111:1
యెహోవా నాటిన కొమ్మ - యెషయ 60:21
దేవుని సంఘము - అ.కార్య 20 : 28
జ్యేష్ఠుల సంఘము - హెబ్రి 12:23
జీవము గల దేవుని సంఘము - 1 తిమోథి 3:15
జీవముగల దేవుని పట్టణము - హెబ్రి 12:22
పావురము - ప. గీ 2:14, 5:2
పరలోకమందును భూమియందును గల కుటుంబము - ఎఫెసీ 3:15
దేవుని మంద - యెహెజ్కేలు 34:15, 1 పేతురు 5:2
దేవుని కట్టడము - 1 కొరింథి 3:9
దేవుని స్వాస్థ్యము - యోవేలు 3:2, 1పేతురు 5:3
దేవుని వ్యవసాయము - 1 కొరింథి 3:9
బంగారు దీప స్తంభము - ప్రకటన 1:20
దేవుని నివాసము - ఎఫెసీ 2:22
పరలోక సంబంధమైన యెరుషలేము - గలతీ 4:26, హెబ్రి 12:22
పరిశుద్ధ స్థలము - యెషయ 57:15
గొఱ్ఱెపిల్ల భార్య - ప్రకటన 19:7, 21:9
నూతన యెరుషలేము -ప్రకటన 21:2
దేవుని ఆలయము - 1కొరింథి 3:16
ద్రాక్షావల్లి - యోహాను 15:1,2

**వధువు లేక పెళ్ళికుమార్తె సాదృశ్యము**

సంఘము వధువు లేక పెళ్ళికుమార్తెగా కూడా సాదృశ్యముగా ఉన్నది.

వధువు సంఘము యేసుక్రీస్తు యొక్క సారూప్యములోనికి మలచబడుటకు పిలువబడినది. ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారువ్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను -రోమా 8:29, ఎఫెసీ 4:11-13

ఏదేను వనములో దేవుడు ఆదాము కొరకు ఒక వధువును సృష్టించెను. ఆయనకు సాటియైన సహాయము కలుగజేసెను -ఆది 2:18

వధువు అనగా "సరియైనదిగా, యుక్తమైనదిగా, అమర్చబడినదిగా మరియు దత్తత చేయబడినదిగా" లమ్‌సా అనే ఇంగ్లీషు తర్జుమా తెలియజేయుచున్నది.


బిషప్.ఎం.ఎ.పాల్

1. దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య వైవాహిక బంధము అనేది ప్రత్యేకించి నూతన నిబంధన ఆలోచన మాత్రమే కాదు గాని ఇది పాత నిబంధనలో కూడా ప్రత్యక్షపరచబడిన ఆలోచన.

నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు అని దేవుడు తన ప్రజలతో మాట్లాడుచున్నాడు - యెషయ 54:5 యెజె 62:3-5, హెూషేయ 2:19-20.

2. యేసు తనను తానే పెండ్లికుమారునిగా ప్రత్యక్షపరచుకున్నాడు.

3. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుని గూర్చి చెప్పుచు పెండ్లికుమారునిగా వర్ణించెను. యోహాను 3:28-30.

4. పవిత్రురాలైన కన్యకగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రధానము చేసితిని అని పౌలు చెప్పుచున్నాడు. 2 కొరింథి 11:2

5. చివరిగా వధువు యేసుక్రీస్తులో వివాహమైనట్లు మనము చూడగలము. ప్రకటన 19. 6-8,21:2, 9-11.

6. వధువు అన్నప్పుడు స్త్రీలు మరియు పురుషులు తికమక చెందవలసిన అవసరము లేదు. స్త్రీ మరియు పురుషులు ఇద్దరు దేవుని కుమారులుగా బైబిల్ గ్రంథములో పిలువబడుచున్నారు. దేవునితోగల సంబంధములో పురుషులు, స్త్రీ అని భేదము లేదు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించియున్నారు. గలతీ 3:26-28.

7. వధువు యేసుక్రీస్తును సంపూర్ణమైనదిగా అర్పించుకానినది. ఇది ఉన్నతమైన మర్మము- క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చి చెప్పబడుచున్నది.

1 కొరింథి 15 : 45-49లో ఆదాము (తప్పిపోయిన వాడు) మరియు యేసు (పరలోకమునుండి వచ్చిన రెండవ మనుష్యుడు) గూర్చిన ఉపమానము ఇయ్యబడినది. దేవుడు మొదటి ఆదాము కొరకు తగిన యుక్తమైన వధువును అనుగ్రహించెను. ఆలాగుననే ఆయన కడపటి ఆదాము అయిన యేసుక్రీస్తుకు తగిన వధువును సిద్ధపరచుచున్నాడు.


క్రీస్తు వధువు ఎవరు? క్రీస్తు యొక్క వధువని సంఘమును గూర్చి మాట్లాడినప్పుడు ఈ లోకములో జీవిస్తున్న మనము క్రీస్తు యొక్క వధువుగా ఆయనతో సంబంధము కలిగి యుండాలి. అందరూ పరలోకపు పెండ్లికుమారునితో అద్భుతమైన, అన్యోన్యమైన, సన్నిహిత సంబంధము కలిగి యుండలేరు.

1. క్రైస్తవులందరూ క్రీస్తులో వివాహము కొరకై ప్రధానము చేయబడిరి. కాని అందరూ క్రీస్తును నమ్మకముగా మరియు పరిశుద్ధమైన భక్తిలో కొనసాగలేక పోతున్నారు. కొంతమంది క్రీస్తు మీద కాకుండా ఇతర వాటి మీద వారి ఆపేక్షను పెట్టుకొనియున్నారు. అది ఆత్మీయ వ్యభిచారము. ఇది మనకు తగిన జీవితము కాదు - యాకోబు 4:4.

2. ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు మెలకువగా ఉండాలి- లూకా 12:36. క్రీస్తు యొక్క వధువు మచ్చయైన, కళంకమైన లేక పరిపూర్ణంగా వుండునట్లు సిద్ధపడాలి - ఎఫెసీ 5:25-27.

3. అంత్యకాలములో సంఘము కొలబద్దతో తూచబడును. ఆ కొలబద్ద ప్రమాణ విలువ యేసుక్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగా వుండాలి. అందు కొరకే సంఘము యొక్క పరిపూర్ణత కొరకు పౌలు ప్రార్థన చేయుచున్నాడు. సంపూర్ణులై ఉండాలి అని 2 కొరింథి 13 :11లో చెప్పుచున్నాడు.

సృష్టి అంతటా ఉన్న తేజస్సునే భగవంతుడంటాం.



పని చేసేటప్పుడు దానిపై శ్రద్ధగా దృష్టిపెట్టి చేస్తే దేవుని పూజించినట్లే పనిని సంతోషంగా చేయాలి. అప్పుడే యజమాని మెప్పు కలుగుతుంది.

రాముణ్ని మరచిపోయి మనకు తెలియని ఏవేవో దేవతల్ని తెచ్చి ఇళ్లల్లో పెట్టుకుంటున్నాం.

# నీ ప్రత్యేకతను గుర్తించు


బ్రదర్ పి.ఇమ్మానుయేలు
రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్
విశాఖపట్నం

**ఒ**కసారి చేతి వ్రేళ్ళన్నీ కలిసి, చిటికెన వ్రేలును చులకనచేస్తూ తమ గొప్పతనాలను చెప్పుకొంటూ ఇలా మాట్లాడుకొంటు న్నాయట..

__బొటన వ్రేలు :__ "ఏదైనా పట్టు కోవాలన్నా, బాణం వంటిది సంధించాలన్నా నా సహాయం లేనిదే ఏమీ చేయలేరు" అని అన్నాడట.

__చూపుడు వ్రేలు :__ "ఏదైనా చూపించడానికిగాని, హెచ్చరించడానికి గాని, నన్ను ఎక్కువగా వాడుకొంటారు. ఉపాధ్యాయులు మొదలుకొని పెద్ద పెద్ద రాజకీయవేత్తల వరకు నేను లేనిదే వారి ఉపన్యాసాలు జరుగవు" అని పలికిందట.

__పెద్ద (మధ్య) వ్రేలు :__ "మీ అందరి కంటే ఎత్తుగా, పెద్దగా నేనే కనబడతాను" అని చెప్పుకొందట.

బలహీన వ్రేలు : "నేను బలహీనమైన దానినైనా మంచి, మంచి విలువగల, బంగారు, వెండి వంటి విలువైన ఆభరణాలు (ఉంగరములు) నాకే ధరింపజేస్తారు" అని ప్రగల్భించిందట.

__చిటికెన వ్రేలు :__ ఇలా వేటికవి తమ గొప్పలు చెప్పుకొంటూ చిటికెన వ్రేలును చూచి, చులకనగా మాట్లాడుతుంటే చిటికెనవ్రేలుకు కొంత బాధ కలిగినను అది తమాయించుకొని మెల్లగా ఇలా అన్నదట - మీరు చెప్పేదంతా నిజమే. నేను మాత్రం దేనికీ ఉపయోగపడని దానిలా ఉంటాను కాని ఒక విషయం మాత్రం తెలుసుకోండి. ఎవరికైనా వందనాలు చెప్పేటప్పుడు, ముఖ్యంగా ఆ దేవదేవునికి నమస్కరించినప్పుడు మీ అందరికంటే నేనే ముందుంటాను. అని సమయస్ఫూర్తిగా సమాధానం ఇచ్చిందట.

అలాగే ఈ లోకంలోని ప్రజలు వారి వారి గొప్పతనాలు చూచుకొని మురిసిపోతూ, ఇతరులను, చులకన చేయడం అలవాటైపోయింది - అయితే చేతి వ్రేళ్ళన్నిటినీ భగవంతుడు ఒకేరీతిగా చేయక, ఒక్కొక్క దానిని ఒక ప్రత్యేకమైనదిగా ఎలాగైతే చేసెనో, అలాగే మనలను కూడ ఒక్కొక్కరినీ ఒక ప్రత్యేకమైన రీతిగా చేసాడు. కాబట్టి మనకున్న స్థితినిబట్టి గర్వించకూడదు - నిరుత్సాహపడకూడదు. - సేకరణ బ్రదర్ పి.ఇమ్మానుయేలు

# పాఠకులకు !

## సత్యవాక్యాన్నిబట్టి దుర్బోధలను ఖండించాలి

మోసగాళ్లై ఆస్తులు కూడబెట్టుకుంటున్న వారి ఆగడాలను సభ్య సమాజానికి తెలపాల్సిన సమయం ఏనాడో ఆసన్నమైంది. కనీసం మనం మనతరంలోనూ దాన్ని మరింత అమలుపర్చాల్సినవారమని తెలుపుతున్నాం. అందుకోసం 'క్రైస్తవనాడు'లో వ్రాయబడిన, వ్రాయబడుతున్న వాటిని బట్టి మమ్మల్ని చెడుగా భావించకండి. మేమెల్లప్పుడూ సత్యము చెప్పుటకే ప్రయత్నిస్తాం. అది తెలుసుకునేందుకై మీరు సత్యాసత్యాలు ఎరగండి.. వాక్యానికి మాత్రమే విలువివ్వండి. కేవలం బతకడానికే యేసు కాదు.. అనేకులను బ్రతికించడానికే యేసు ఈ లోకానికి రావాల్సినవచ్చిందని ఎలుగెత్తి చాటండి. దుర్బోధకులెంతటి వారైనా వెరువక ఖండించండి.. ఆ యా విషయాలు 'క్రైస్తవనాడు' కు తెలపండి. మేమెల్లప్పుడు అట్టి విషయాల్లో మీతోనే ఉంటాం. వాక్యానుసారంగా.. నరలోకాన బ్రతికేందుకు ప్రయత్నిం చాల్సివారం. అట్టివారికి దేవుని సహాయం తప్పక ఉంటుంది. తద్వారా నరలోకాన గొప్ప బతుకునిచ్చి పరలోకాన చేర్చుకునే దేవుడాయన. అట్టి దేవునికి స్తోత్రము. దుర్బోధకుల, దేవుని పేరు చెప్పి దండుకునే వారి యెడల 'క్రైస్తవనాడు' వైఖరి ఎప్పటికీ మారదు. వారిని ఖండిస్తుంది. సమాజానికి పట్టి అప్పగిస్తుంది. దేవుని బోధ ప్రకారం తాను జీవించి, ఆ జీవన విధానాన్ని నాడున్న వారికి అగుపర్చిన యేసుని కలిగి ప్రకటించాల్సినవారం మనం. అంటే మనం కూడా జీవించి.. చెప్పబద్ధులం. ఇష్టానుసారంగా జీవిస్తూ చెప్పుటకు క్రీస్తుమార్గం అనువుగాదు. అలాంటోళ్లు మరో మార్గాన్ని వెదుక్కోవాల్సిందే! దేవుని వాక్యంలో నిరంతర విద్యార్థిలానే ఉండాల్సినవారం. అందుకై మనకున్నవన్నీ ఖర్చు చేయాల్సినవారం. పోగుచేసుకొనేందుకు ఇది వ్యాపారం కాదు. యేసు మార్గం.. సేవ. సేవంటే పోగొట్టుకోవడం. కేవలం రాబట్టుకోవడమే కాదు. సేవంటూ బయల్దేరి 'సేవ్' చేసుకునే దౌర్భాగ్యులు క్రైస్తవంలోను కనబడుతున్నారన్నది వింటేనే నాకెంతో బాధేస్తుంది. నిన్నగాకమొన్న క్రైస్తవంలోకి వచ్చినవారం. 'క్రైస్తవనాడు' ప్రారంభానికి ముందు క్రీస్తులో మా కుటుంబం వయస్సు కేవలం ఏడేండ్లే!! క్రైస్తవేతర కుటుంబం బైబిల్లో అధ్యాయాలు, పేర్లు, విషయాలు గుర్తుచేసుకొనుటకే ఆ సమయం చాలదంటారు బోధకులెందరో! మరి ఆ ఏడు సంవత్సరాలకే దేవుడు మాయందు ఉంచిన నమ్మికకు నిదర్శనంగానే 'క్రైస్తవనాడు' ద్వారా మా వాక్యభావ వివరణలను మరింత ముందుకు తీసుకొని వెళ్తున్న విధానం మమ్మెంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంటుందని అంటుంటారు తొలినుంచి మమ్మెరిగినవారు. మాకట్టి సాక్ష్యాన్నిచ్చిన దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రములు చెల్లిస్తూనే ఉంటాం. క్రీస్తుని ఎరిగిన అతి తక్కువ సం॥లోనే మమ్మల్ని మాబోటి వారెందర్నో వాడుకొనుట దేవునికి తగినప్పుడు క్రైస్తవ కుంటుంబంలోనే పుట్టామంటూ.. రకరకాల భ్రష్టత్వాలకు లోనైనామని చెప్పుకునే వారినేమనాలి? మరలా ఎవడో ఒకడు బోధిస్తే మార్పుచెందామన్న వారి సాక్ష్యాలే వారి తలిదండ్రులను వీధిన నిలబెడుతున్నాయి. ఎందుకంటే వారలా అవడానికి కారణం - వారి తలిదండ్రులు వారు బాలురగా ఉన్నప్పట్నుంచే దేవుని మాటలు.. వాటి భావాలు వారికి నేర్పకపోవడమే. తద్వారా తమ బిడ్డల్ని దేవునికి అప్పగించకపోవడమే అన్నది 'సత్య'దూరంగాదు. అవునో కాదో ఆలోచించండి. అనుమానముంటే దాన్ని మాకు రాయండి. విషయాల్ని వివరిస్తూ మనమెలా మన కుటుంబాలను కట్టుకోగలమోనన్నది వాక్యానుసారంగా వివరిస్తాం. మీ స్పందనకై ఎదురు చూస్తూ..

ప్రేమతో మీ. బ్రదర్ కనకరాజు

## వైయంసిఎ / ట్రినిటీ చర్చ్

**వీటికి సంబంధించిన వార్తలు సమయాభావం వల్ల , వివరాలకై వారిని సంప్రదించుటలో జరిగే జాప్యం వల్ల ప్రస్తుతానికి ఇవ్వలేకపోతున్నాం. తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఆ యా వివరాలు పాఠకులకు అందించగలం - ఎడిటర్.**

తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!

బ్రదర్ వైకెయార్ బైబిలు వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో

అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్

# పునరుత్థానుడైన క్రీస్తు దర్శనము



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

| క్రమ సంఖ్య | బైబిలు రిఫరెన్సు | ఎవరికి దర్శనము |
|---|---|---|
| 1. | మత్తయి 28:9,10 | స్త్రీలకు |
| 2. | మత్తయి 28:-16-20 | పదకొండుమంది శిష్యులకు |
| 3. | మార్కు 16:12,13 & లూకా 24:13-31 | ఎమ్మాయి గ్రామమునకు వెళ్లుచున్న శిష్యులకు |
| 4. | లూకా 24:36-49 & యోహాను 20:19-23 | అపొస్తులులకు |
| 5. | యోహాను 20: 11-18 | మగ్దలేనె మరియకు |
| 6. | యోహాను 20:24-29 | తోమా మరియు ఇద్దరు శిష్యులకు |
| 7. | యోహాను 21:1-14 | ఏడుగురు అపొస్తలురకు |
| 8. | అపొ.కా.1:6-9 | శిష్యులకు |
| 9. | 1కొరింథీ 15:5 | పేతురునకు |
| 10. | 1కొరింథీ 15:6 | ఐదువందలకు పైగా సహోదరులకు |
| 11. | 1కొరింథీ 15:7 | యాకోబునకు |
| 12. | 1కొరింథీ 15:8 | పౌలునకు |

# ప్రభువునందు నిద్రించిన శ్రీమతి ప్రభావతి

విశాఖపట్నం: శ్రీమతి ప్రభావతి ప్రభువునందు నిద్రించారు. ఆమె అందరికి సహకారిగా ఉండేవారు. ఆమె జ్ఞాపకార్థ కూడికను స్థానిక క్రైస్ట్ చర్చ్ నందు బిషప్ ఎం.ఎ.పాల్ నిర్వహించారు . శ్రీమతి ప్రభావతి గురించి బిషప్ ఎం.ఎ.పాల్ మాట్లాడుతూ.. ఆమె చేసిన సేవలు ఎన్నదగినవి అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినవారిలో ఎన్.జయకుమార్రావు, బిషప్ ఎం.ఆర్.మోహనరావు తదితరులు ఉన్నారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బిషప్ ఎం.ఎ.పాల్ ఆఫీసులో ఆమె బైబిల్ కాలేజి నడుపుతూ, ప్రార్థనా కూడికలు నిర్వహించేవారు. భోజన సమయానికి ఎంతమంది వచ్చిన అంతమందికి ఆమె అన్నం పెట్టేందుకు ఇష్టపడేవారు. ఎడిటర్ దంపతులు ఆ సమయంలో ఎప్పుడొచ్చినా ఆమె భోజనం చేయక వెళ్లనిచ్చేవారు కారు. ఆమె లేదని తెలిసి ఎడిటర్ దంపతులు విచారం వ్యక్తపరిచారు. ఆమెచేసిన మేళ్లను గుర్తుచేసుకున్నారు.




బిషప్ ఎం.ఎ.పాల్



డా.ఎన్.జయకుమార్రావు



రెవ.ఎం.ఆర్.మోహనరావు

# కువిమర్శలకు.. బెదిరింపులకు 'క్రైస్తవనాడు' భయపడదు!

'క్రైస్తవనాడు' ఏం రాసినా.. ఎవర్ని గురించి రాసినవైనా వాటికి కట్టుబడి ఉంటుంది. దేవుని గురించి ఇతరుల రచనలూ 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తుంటాం. వాటిపై ఆ యా రచయితలదే బాధ్యత. ఆ విషయం 'క్రైస్తవనాడు' 3వ, పేజీలో ఎడిటోరియల్ దిగువ భాగాన గత పదేండ్లుగా ప్రచురిస్తూనే ఉన్నాం.

'క్రైస్తవనాడు'లో న్యూస్ ఐటమ్స్‌కు సంబంధించిన రాతలు అబద్ధాలని ఎవరూ చెప్పలేరు. అందుక్కారణం – ఆ యా రాతలు రాసేముందే అందుకు సంబంధించినవెన్నో తెలిసిన తర్వాతే అవి ప్రచురించబడుతుంటాయి. సాధారణంగా అందెట్టి పొరబాటు జరగకుండా చూచుకొంటుంటాం. అది మా నిబద్ధతకు నిదర్శనమని మమ్మల్ని అతి దగ్గరగా ఎరిగినవారంటుంటారు.

తొలినాళ్ళ నుంచీ 'క్రైస్తవనాడు' రాతల్ని తట్టుకోలేక మాపై అభాండాలు వేసేవార్ని ఎరుగుతూనే ఉన్నాం. వాటిని వారెన్నటికీ.. ఎప్పటికీ నిరూపించలేరు. కారణం.. అట్టి స్థితి 'క్రైస్తవనాడు'కు లేదు.. రాదు. అందుకై మమ్మల్ని నిరంతరం నడిపే దేవుడే తోడు. 'క్రైస్తవనాడు'కు ముందూ తర్వాతా ఎన్నో క్రైస్తవ పత్రికలు, పేపర్లు 'జీవిత చందా'లంటూ దండుకుంటూనే ఉన్నాయి. జీవితచందాలు వసూలు చేయుట తప్పని, బైబిలు అందుకు సమ్మతించదని 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తూనే ఉన్నాం. మేమేనాడూ పాఠకుల్ని జీవిత చందాలు అడగలేదు.. అడగం కూడాను! అది లేఖన విరుద్ధం. అందుకే మేమడగం. దీన్నెందరో సహించలేకున్నారు.

ఇక టివిల్లో బోధకులు బోధించే వాటిలో వాక్యానుసారంగా లేని వాటిని పాఠకులకు ఎత్తిచూపుతున్నాం. కొందరు బోధకులు మేం రాసిన ఆ యా రాతల్ని బట్టి మార్చుకున్నారు.. కొందరు వాక్యానికి లోబడక వాటినే కంటిన్యూ చేస్తున్నారన్న పాఠకుల సాక్ష్యాలే మాకోబలం. కొన్ని విమర్శలు మేం చేసేటప్పుడు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో అని కొన్నింటిని గురించి ముందస్తు ప్రకటనలిస్తుంటాం. అవి వీలునుబట్టి.. సమయాసందర్భాన్ని బట్టి లేఖనాలను ఉటంకిస్తూ ప్రచురించేందుకు ప్రయత్నిస్తాం. వాటిని గురించి పాఠకులకున్న ఆసక్తిని గమనించి ప్రచురించేందుకు ఇష్టపడతాం. అలాంటి వాటిలో ఒక్కోసారి బోధకుల ఫోటోలు సహితం చోటుచేసుకోవచ్చు. మేం వేసిన ముందస్తు ప్రకటనకు స్పందించి వారు బోధలో.. బతుకులో మార్పు చూపితే క్రీస్తు శిష్యులుగా మేమెంతో సంతోషిస్తాం. వారికి తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో అభినందనలూ చెబుతుంటాం. అంతమాత్రాన వారియొద్ద నుంచి మేమేదో ఆశించి, పొందుతున్నామన్న సందేహం పాఠకులకు అక్కర్లేదు. మా విధానం అదికాదు. 'క్రైస్తవనాడు'లో ముందస్తుగా విమర్శిస్తారు.. ఆ తర్వాత వారికి అభినందనలు చెబుతారు.. ఆ రెండింటికి మధ్య మేమేదో అడ్డదారిన లబ్ధిపొందుతుంటామనీ కొందరు మాపై కువిమర్శలు చేయుట మేమూ విన్నాం. ఎవర్నీ విమర్శించినా.. అభినందించినా మేమేనాడూ అక్రమంగా ప్రవర్తించలేదు.. లబ్ధిపొందనూ లేదు. మాకు చాతకానిది అదే! దానికి రుజువుగా కొన్ని చెప్పాలనిపిస్తోందిప్పుడు. గతంలో 'కల్వరి టెంపుల్' బ్రదర్ సతీష్ కుమార్ (హైద్రాబాద్), 'యంగ్ హోలీ టీం' డా.జాన్ వెస్లీ (రాజమండ్రి), రెవ.డా.రంగరాజు (హిందూపూర్) తదితరులను గురించి విమర్శచేసాం. వారు సరిచేసుకోగానే అభినందనలూ తెలిపాం. ఇప్పటికీ వారి ముగ్గురితో ముఖాముఖిగా వారెవరూ నన్నెరుగరు.. నా కుటుంబీకులనూ ఎరుగరు. విమర్శకు అభినందనలు చెప్పడానికి మధ్య వారి దగ్గర్నుంచి నేనేమైనా పొందాలంటే కనీసం వారిని కలవాలిగా.. నేనుగాని, నా కుటుంబీకులుల గాని, 'క్రైస్తవనాడు' పేరుతో ఎవ్వరైనాగాని వారిని ఇప్పటికీ కలిసిందిలేదు. కావాలంటే వారిలో ఎవర్నైనా మీరు సంప్రదించవచ్చు. కలిసామని వారంటే.. నా రంగు.. రూపం.. ఎత్తు తదితర వివరాలడగవచ్చు. వారు చెప్పలేరు. కారణం.. నే కలువలేదు కాబట్టి.

దేవుని యెడల భయభక్తులున్న వారు అపొస్తులులు. దానికి బైబిలే సాక్ష్యం. మరి వారిలా జీవించాలన్న కనీస ఆశ లేకుండా బ్రతికితే ఎట్లా? ఆలోచించాలి! వారిలా బతకాలంటే 'లోకం' మనలో చావాలి. అప్పుడు పరలోక ద్వారం దానంతటదే తెరచుకుంటుంది. అంతేగాని నరలోకాన ఎకరాలకు ఎకరాలు, లక్షలాదిరూపాయలు పోగేసుకొంటూ.. చిత్ర విచిత్ర వస్త్రధారణలతో మెరిసిపోయేందుకు ప్రయత్నించే వారికేం తెలుస్తుంది క్రీస్తుని అనుసరించడమంటే? ఆలోచించాలి! అలాంటి వారిలో యేసు శిష్యులైన అపొస్తులులు జాడలే కన్పడవు. ఇక క్రీస్తెక్కడ కన్పడతాడు? ఏ క్షణాన మనమీలోకాన్ని వీడాల్సి వస్తుందో ఎవరికెరుక? మరెందుకీ ధన సంపాదనా వ్యామోహం? ఎవరికోసం? బోధలకు కుటుంబాలకు ఆస్తులుగా మారేందుకా? ఆలోచించాలి! విశ్వాసుల రెక్కల కష్టం.. వీళ్లకు ఆస్తులుగా మారుట కడుహేయం. విశ్వాసులు బైబిలేం చెప్పిందో గ్రహించేందుకు తెలిసిన సేవకులతోను, సాటి విశ్వాసులతోను నిరంతర చర్చలు జరుపుతుంటే చాలు. క్రైస్తవంలో మోసగాళ్ల మోసాలకు కళ్లెం పెట్టొచ్చు. లేకుంటే రకరకాల రక్కుతమార విద్యలతో..మాటల గారడీలతో ఆ యా బోధకులు మోసాలు చేస్తూ ఆస్తులు కూడబెడుతూనే ఉంటారు. మరి దేవుడెందుకు చూస్తూ ఊరకొంటున్నారు? అన్న ప్రశ్న రావడం సహజం. దేవుడు చూసూ ఊరుకోరు! అలా ఊరకునేవాడు దేవుడు కాడు!! దేవుని ఉగ్రతవల్లే మునుపు ఎందరో కోట్లకు పడగలెత్తినవారు కనబడకుండా పోయారు. స్వస్థతా వరమున్నవారమన్నవారు జబ్బులతోనే చచ్చారు. క్రైస్తవులందరు ఇట్టి విషయాలను చర్చించుకోవాలి. మనల్ని బాగుచేసేది దేవుని వాక్కు. మనల్ని మేలుకరంగా నడిపేది సమాజానికి చూపేది యేసుక్రీస్తు మాత్రమే. మనం ఫాలో చేయాల్సింది యేసుక్రీస్తుని. నర'లోకాన' కన్పడే బోధకులకు ఫాలోవర్సుగా ఎవరూ కారాదని తెలుపుతున్నాం.

మీ మీ కాపర్లకు అభిమానులుగా మీరుంటూ ఏం ప్రయోజనం?! యేసుని అనుసరించేవారిగా మనముంటే దేవుని ప్రేమ మనయెడల ఎంత విస్తారంగా ఉంటుందో.. ఈ రాతల్లోగాని మన మాటలద్వారా గాని సంపూర్ణంగా చెప్పలేం. తండ్రియైన దేవుడు యేసు కు మాదిరి. యేసు అపొస్తులలుకి మాదిరి. వారు మనకు మాదిరిగా ఉంటేనే మనం క్రీస్తువారము.. తద్వారా దేవునికి పిల్లలము. దేవుని పిల్లలకు ఈలోకాశలుండవు.. ఎట్టి భేషజాలుండవు. ప్రభువెప్పుడు పిలిచినా సిద్ధంగా ఉంటారు. ఈలోపున ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఆయని పిలుపు రాగానే వెళ్లిపోతారు ఆయన చెంతకు. అలాంటి వారిగా మనముండాలి. మన కుటుంబీకులకూ.. మన బోధలు విన్న వారికీ ఓ మంచి మాదిరి ఉంచిపోవాలి. అట్టి బతుకు మనందరికి దేవుడు దయచేయాలని ప్రార్థిస్తూ.. అందుకోసం యేసు ఎల్లప్పుడు తోడుగా ఉండాలని ఆశిస్తూ.. కువిమర్శలకు.. బెదిరింపులకు 'క్రైస్తవనాడు' భయపడదని మరోసారి తెలుపుతూ..

ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

# సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పున:ప్రతిష్ఠోత్సవము & ఉజ్జీవ మహాసభలు



ఘనంగా నిర్వర్తిస్తున్న సంఘ పెద్దలకు విశ్వాసులకు మా హృదయపూర్వక అభినందనలు



బాప్టిస్ట్ వరల్డ్ ఎలియన్స్ అధ్యక్షులు

## రెవ.పాల్ సీరోఘా గారు

తొలిసారి భారతదేశానికి విచ్చేస్తున్న సందర్భంలో వారికి తెలుపుతున్నాం

మా హృదయపూర్వక స్వాగత సుమాంజలి!



రెవ.వి.విజయ్ కుమార్
ఐరిస్ మినిస్ట్రీస్
బొబ్బిలి, విజయనగరం.



రెవ.ఎం.నారాయణరావు
ప్రెసిడెంట్ : కల్వరి బాప్టిస్ట్ చర్చ్
విశాఖపట్నం.

పి.సుందర్ సింగ్
అడ్వకేట్
ప్రెసిడెంట్ : బాప్టిస్ట్ చర్చ్,
భీమిలి, విశాఖ జిల్లా



రెవ.వి.సుకుమార్
విజయనగరం



టి.డి.ఎస్.కుమార్
ఉత్తరాంధ్ర బాప్టిస్టు సంఘ నాయకులు, యలమంచిలి బాప్టిస్ట్ చర్చ్ ముఖ్య సలహాదారులు, బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు
ఎలమంచిలి, విశాఖ జిల్లా.





రెవ.ఎం.పి.సాలోమోన్ రాజు
సెక్రటరీ : ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
విశాఖపట్నం.




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.